ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జయశంకర్ భూపాలపల్లి 5 ములుగు

గురువారం 1 ఫిబ్రవరి 2024



ఇక 'ప్రత్యేక' పాలన

నేటితో ముగిసిన గ్రామ పంచాయతీల పాలక మండలిల పదవీకాలం

- రేపటి నుంచి ప్రత్యేక అధికారులను నియమించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ల జాబితా సిద్ధం
- తమనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని సర్పంచుల విజ్ఞప్తి
- పట్టించుకోని ప్రభుత్వం.. ఆందోళనలో సర్పంచులు
- 6 నెలల తరువాత ఎన్నికలు జరిపేందుకు సర్కారు నిర్ణయం

వరంగల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీల పాలక మండలి పదవీకాలానికి నేటి తెరపడనుంది. 2019 ఫిబ్రవరి 2వ తేదీన సర్పంచులు, వార్డు సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. వీరందరి ఐదేళ్ల పదవీకాలం గురువారంతో పూర్తి అవుతుంది. అయితే పంచాయతీలకు ఎన్నికల నిర్వహించేందుకు ప్రభుత్వం ఆసక్తిగా లేకపోవటంతో సర్పంచుల స్థానంలో ప్రత్యేక అధికారులను నియమించేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టింది. వివిధ శాఖల అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా ఎంపిక చేసి జాబితాను ప్రభుత్వానికి అందజేశారు. అయితే తమనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని సర్పంచులు చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పట్టించుకోలేదు. పంచాయతీల్లో చేసిన పనులకు భారీగా బిల్లులు రావాల్సి ఉందని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు.

స్పెషల్ ఆఫీసర్లు

గ్రామ పంచాయతీల పదవీకాలం పూర్తి కానుండటంతో శుక్రవారం నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభం కానుంది. దీనికి కోసం జిల్లా పంచాయతీ అధికారులు స్పెషల్ ఆఫీసర్ల జాబితాను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్లకు పంపించారు. ఈ జాబితాలో మేజర్ గ్రామ పంచాయతీలకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించనున్నారు. అలాగే పంచాయతీరాజ్ ఏఈలు, ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ ఏఈలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎంఈవోలు, పశువైద్యాధికారులు, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, నాయబ్ తహసీల్దార్లు, గిర్దావర్‌లు, ఎంపీడీవో కార్యాలయ సూపరెండెంట్‌లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఏఈవోలను గ్రామ పంచాయతీల జనాభా ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లుగా నియమించనున్నారు. మేజర్ పంచాయతీలకు గెజిటెడ్, చిన్న పంచాయతీలకు నాన్ గెజిటెడ్ హోదా కలిగిన అధికారులను నియమించేందుకు ఏర్పాట్లు చేశారు. కొన్ని పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల నియామకం కూడా చేశారు. స్పెషల్ ఆఫీసర్లు ప్రధానంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరా, నూతన నిర్మాణాలకు అనుమతులు, ట్రేడ్ లైసెన్స్‌లు, పన్నుల వసూళ్లు, పచ్చదనం, వీధిదీపాల ఏర్పాటు తదితర పనులను పర్యవేక్షించనున్నారు. ఆరు నెలలపాటు జీపీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగించే అవకాశం ఉంది.

సర్పంచులకు ఝలక్

కరోనా నేపథ్యంలో రెండున్నరేళ్లు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, స్పెషల్ ఆఫీసర్ల పాలన వద్దని, ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకవచ్చి తమనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించాలని సర్పంచులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారులు అందుబాటులో ఉండరని, జవాబుదారీతనం కొరవడుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి సర్పంచులు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ సర్పంచుల విజ్ఞప్తిపై ప్రభుత్వం నుంచి సానుకూలత వ్యక్తం కాలేదు. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన సర్పంచులే అత్యధికంగా ఉన్నారు. ఈ కారణంగా ప్రభుత్వం సర్పంచ్‌ల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించలేదనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి స్పెషల్ ఆఫీసర్ల పాలన రానుండటంతో సర్పంచుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. తమకు రావాల్సిన బిల్లులు ఎప్పటికి వస్తాయో అనే టెన్షన్‌లో ఉన్నారు.

భారీగా పెండింగ్ బిల్లులు


కరోనా కారణంగా రెండేళ్లు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు. ఆ తరువాత పంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం సర్పంచులు సొంత డబ్బులను ఖర్చు చేసి పనులు చేశారు. దీంతో కోట్లాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతీ గ్రామంలో ఇప్పటికే సర్పంచులు రూ.2లక్షల నుంచి రూ.25లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశారు. అయితే తమ పదవీకాలం పూర్తి కాకముందే తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచులు చేసిన విజ్ఞప్తికి కూడా ప్రభుత్వం నుంచి సానుకూలత వ్యక్తం కాలేదు.

గ్రామపంచాయతీలు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 1,688 గ్రామ పంచాయతీలు ఉండగా, ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో 23 గ్రామ పంచాయతీలకు మినహా అన్నింటికీ ఎన్నికలు నిర్వహించారు. వీటిలో మహబూబాబాద్ జిల్లాలో 461 గ్రామ పంచాయతీలు ఉండగా, జనగామ జిల్లాలో 281 జీపీలు, భూపాలపల్లి జిల్లాలో 241 పంచాయతీలు, హనుమకొండ జిల్లాలో 208 గ్రామ పంచాయతీలు, వరంగల్ జిల్లాలో 323 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. ములుగు జిల్లాలో 174 జీపీలు ఉండగా, మంగపేట మండలంలోని 23 పంచాయతీలు షెడ్యూల్ ఏరియాలోకి వస్తాయనే అంశంపై కోర్టులో కేసు ఉండటంతో ఎన్నికలు నిర్వహించలేదు. దీంతో ములుగు జిల్లాలో 151 జీపీలకు ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 1665 పంచాయతీల్లోని సర్పంచులు, వార్డు సభ్యులు గురువారంతో తమ పదవులను కోల్పోనున్నారు.

జూన్‌లో సర్పంచ్ ఎన్నికలు...?

గ్రామపంచాయతీల్లో పాలక మండలి పదవీకాలం పూర్తి అవుతున్నప్పటికీ ఎన్నికలకు ప్రభుత్వం ఎలాంటి అడుగులు వేయటం లేదు. దీంతో ఆరు నెలల కాలానికి ప్రత్యేక అధికారులను నియమిస్తోంది. అయితే ఏప్రిల్, మే నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో సర్పంచుల ఎన్నికల్లో ఇప్పట్లో జరిగే అవకాశం లేదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. జూన్ నెలలో జిల్లా, మండల పరిషత్తు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వీటితోపాటు సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. పరిషత్తులకు, పంచాయతీలకు ఒకేసారి లేదా వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించవచ్చునే మాటలు వినిపిస్తున్నాయి. అంటే ఆరు నెలల వరకు గ్రామాల్లో ప్రత్యేక పాలన కొనసాగనుంది.



బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్

కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు

భూపాలపల్లిటౌన్, జనవరి 31: బీఆర్‌ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. భూపాలపల్లి మునిసిపల్ ఆరుగురు కౌన్సిలర్లు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులు పార్టీని వీడారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరితోపాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్లు శిరుప మురళి, పానుగంటి హారిక, కొక్కుల స్వరూప, పిల్లలమర్రి శారద సహా కోఆప్షన్ సభ్యులు ఎస్.కమల, ఎం.డి.ఇర్ఫాన్ బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు ఐదుగురు కౌన్సిలర్లు ముంజాల రవీందర్‌గౌడ్, చల్లా రేణుక, తొట్ల సంపత్, కురుమళ్ల రజిత, చల్లూరి మమత బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. కొత్తగా మరో ఆరుగురు కూడా 'కారు' దిగారు. దీంతో ఆ పార్టీకి రాజీనామా చేసిన వారి సంఖ్య 11కు చేరింది. తమకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడం వల్లే బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారామని వీరు అంటున్నారు.

భూపాలపల్లి మునిసిపాలిటీలో మొత్తం కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 27 మంది బీఆర్‌ఎస్, ఇద్దరు కాంగ్రెస్, ఒకరు బీజేపీ నుంచి ప్రాతినిధ్యం వహించారు. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ప్రస్తుతం 14 మంది బీఆర్‌ఎస్, 13 మంది కాంగ్రెస్, ఒకరు బీజేపీ కౌన్సిలర్లుగా మిగిలారు. మరో ముగ్గురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు కూడా ఒకట్రెండు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరుతారని సమాచారం. దీంతో కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య 16కు చేరనుందని తెలుస్తోంది. ఈ క్రమంలో మునిసిపల్ పాలకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకొనే ప్రయత్నం జరుగుతోందని సమాచారం. ఈ మునిసిపాలిటీకి చైర్‌పర్సన్‌గా బీఆర్‌ఎస్ నాయకురాలు సెగ్గం వెంకటరాణి కొనసాగుతున్నారు. వైస్ చైర్మన్ కొత్త హరిబాబు ఇటీవలే రాజీనామా చేసి అదే పార్టీలో కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు.

లక్ష్మీ పంప్‌హౌస్ కరెంటు బిల్లు రూ. 474 కోట్ల బకాయి

మహదేవపూర్, జనవరి 31: కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మీపంప్‌హౌస్ కరెంటు బిల్లు బకాయి రూ. 474 కోట్లకు చేరుకుంది. 2018 జూన్‌లో అధికారికంగా పంపింగ్ ప్రారంభించగా, అదే ఏడాది డిసెంబరు నుంచి మోటార్లు నీటిని లక్ష్మీ బ్యారేజీ నుండి సరస్వతీ బ్యారేజీలోకి ఎత్తిపోశాయి. గత ఏడాది పంప్‌హౌస్ నీట మునగగా ఇంకా పూర్తిస్థాయిలో మరమ్మతులు పూర్తికాలేదు. ఇంకా కొన్ని మోటార్ల రిపేర్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుత సంవత్సరం ఎలాంటి ఎత్తిపోతలు చేయకపోయినా బిల్లులు నెలనెలా పెరుగుకుంటూ పోతున్నాయి. మోటార్లు నడిచినా నడవకపోయినా ప్రతీనెలా రూ. 7 కోట్ల వరకు వస్తున్నట్లు సమాచారం.



లక్ష్మీపంప్‌హౌస్‌లోని మోటార్లు

23న మేడారానికి సీఎం రాక

వనదేవతలను దర్శించుకోనున్న రేవంత్‌రెడ్డి



హనుమకొండ సిటీ, జనవరి 31: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 23న మేడారానికి రానున్నారు. 21 నుంచి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర క్రమంలో ఆయన వస్తున్నారు. 23న మేడారానికి వచ్చి సమ్మక్క-సారలమ్మను దర్శించుకోనున్నారు. జాతర నిర్వహణ, విధుల సమీక్షలో ఉన్న వరంగల్ ఉమ్మడి జిల్లాల అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి రావడం ఖరారైన క్రమంలో చేపట్టాల్సిన చర్యలను సమీక్షిస్తున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- ప్రధాని మోదీ గ్యాంగ్‌స్టార్‌లా వ్యవహరిస్తున్నారు..
- మా పోరాటం కార్పొరేట్, మతోన్మాదం మీదనే..
- సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్
- హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో బహిరంగసభ
- నేటి నుంచి జాతీయ సమావేశాలు

హనుమకొండ క్రైం, జనవరి 31: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తు చిత్తుగా ఓడించాలని, కార్మిక, కర్షకులు ఒక్కటై ప్రధాని మోదీని గద్దె దించాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి తపన్‌సేన్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1 నుంచి 3వ తేదీ వరకు ఆల్ ఇండియా సీఐటీయూ వర్కింగ్ కమిటీ సమావేశాలు కాజీపేటలో జరగనున్నాయి. ఈ సందర్భంగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో జిల్లా నాయకుడు ఉప్పలయ్య అధ్యక్షతన బుధవారం బహిరంగసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తపన్‌సేన్ హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలో మత విద్వేషాలు రేపుతూ ప్రజల్లో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. బీజేపీ మతరాజకీయాల వల్ల ప్రజలు సంక్షోభంలో కూరుకుపోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ వారి హక్కులను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. కార్మిక కోడ్‌లను తీసుకువచ్చి యాజమాన్యాలకు వత్తాసు పలుకుతు న్నారని విమర్శించారు. తమ పోరాటం కార్పొరేట్, మతోన్మాద శక్తులపైనే అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ గ్యాంగ్‌స్టార్‌లా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇటీవ ల దేశంలో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు చేసిన సమ్మె అభినంద నీయమని కొనియాడారు. ఫాసిస్టు విధానాలు విజయాలు సాధించిన దాఖలాలు దేశంలో ఎన్నడూ లేవని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 యేళ్లు గడుస్తున్నా ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ మతాన్ని రాజకీయంతో మిళితం చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు బీజేపీ కపట నాటకాలను గమనిస్తున్నారని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మించి మోదీ ప్రశ్నించే ప్రజల దృష్టిని మళ్లించే కుట్ర చేస్తున్నాడని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త భారత్‌బంద్‌ను ప్రజలు విజయవంతం చేయాలని తపన్‌సేన్ పిలుపునిచ్చారు.

సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన కార్యదర్శి బీవీ రాఘవులు మాట్లాడుతూ.. బీజేపీని ఓడించక పోతే హక్కులుండవని, ఆ పార్టీని ఓడించడమే ప్రజల కర్తవ్యం కావాలని చెప్పారు. మోదీ ప్రధాని అయిన తర్వాత రాజ్యాంగానికి, హక్కులకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యమకారులను జైళ్లలో పెట్టించారని గుర్తుచేశారు. ప్రజా ఉద్యమకారులైన వరవరరావు, సాయిబాబలు అనారోగ్యంగా ఉన్నా జైళ్లో పెట్టించి చిత్రహింజలు పెట్టారని గుర్తు చేశారు. సనాతన ధర్మంతో మహిళలను కట్టిపడేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. చర్చల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు.

అంతకుముందు ములుగురోడ్డు నుంచి పబ్లిక్‌గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా సీఐటీయూ కార్యదర్శి ఏఆర్ సింధూ, రాష్ట్ర అధ్యక్షుడు చుక్క. రాములు, ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్, రాష్ట్రకార్య దర్శులు జి.వెంకటేష్, రాగుల రమేష్, జిల్లా నా యకులు ప్రభాకర్‌రెడ్డి, రజిత, బొట్ల చక్రపాణి, చుక్కయ్య, వాసుదేవరెడ్డి, మంద సంపత్, పెండ్యాల రవీందర్, జి.వెంకట్‌లతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నాయకులు



ర్యాలీగా వస్తున్న ప్రజలు

బాధ్యతలు స్వీకరించిన డీఈవో



బాధ్యతలు స్వీకరిస్తున్న డీఈవో అబ్దుల్ హై

ములుగు కలెక్టరేట్, జనవరి 31: ములుగు జిల్లా విద్యాశాఖ అధికారిగా మహమ్మద్ అబ్దుల్‌హై బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు బొకేలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదోతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రత్యేక తరగతులు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులు, ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనంతుల సురేందర్, సామల శ్రీనివాసులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శిరుప సతీష్‌కుమార్, పేర్ల మధుసూదన్, డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, సహాయ కార్యదర్శి విక్రమ్‌రాజ్, కోఆర్డినేటర్లు బద్దం సుదర్శన్‌రెడ్డి, అర్షం రాజు, సాంబయ్య, రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, సిబ్బంది కిరణ్, రమేష్, నరేష్, తిరుపతి, ఫిరోజ్, ప్రవీణ్, మల్లికార్జున్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

ఐదుగురు కూలీలకు గాయాలు

వెంకటాపురం(నూగూరు), జనవరి 31: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాత్రాపురం గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో ఐదుగురు కూలీలు గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీలు మిరపకాయలు ఏరేందుకు మండల కేంద్రానికి వలస వచ్చారు. ఈ క్రమంలో ఉదయం 20 మంది కూలీలు వంట చెరుకు కోసం ట్రాక్టర్‌లో వెళ్లి తిరిగి వస్తుండగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న పర్సిక లీలె, రత్ని కుడియం, రీనా, మూసి, మీన చెల్లాచెదురుగా కిందపడిపోయారు. దీంతో వీరికి గాయాలయ్యాయి. వీరిలో వృద్ధురాలైన లీలెకు నడుము భాగంలో తీవ్ర గాయమైంది. మరో ముగ్గురు మహిళా కూలీల కాళ్లు, చేతులు విరిగాయి. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని కూలీలకు ప్రథమ చికిత్స అందించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వృద్ధురాలితోపాటు ముగ్గురు మహిళా కూలీలను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆస్పత్రికి తరలించారు.



తీవ్ర గాయమై లేవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు

కారు ఢీకొని చిన్నారికి గాయాలు

కన్నాయిగూడెం, జనవరి 31: కారు ఢీకొని చిన్నారికి గాయాలైన సంఘటన మండలంలోని ఏటూరులో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రావణి, విజయ్ దంపతుల ఏడేళ్ల కూతురు దాచపల్లి శిరీష గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. తన తాతతో కలిసి కిరాణ షాపునకు వెళ్లింది. తాత సరుకులు కొంటుండగా శిరీష రోడ్డు పక్కన నిలిబడి ఉంది. ఏటూరునాగారం వైపు నుంచి బుట్టాయిగూడెం వైపు వెళ్తున్న కారు ఏటూరులో మరో వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి చిన్నారిని ఢీకొంది. దీంతో ఆమె ఎగిరి కిందపడగా డ్రైవరు కారును ఆపకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయాడు. తీవ్రంగా గాయపడిన శిరీషను వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

రాష్ట్రపతి నోట ట్రైబల్ వర్సిటీ మాట

- సమ్మక్క సారలమ్మ పేరిట ఏర్పాటు చేస్తున్నామంటూ వెల్లడి
- పార్లమెంట్ బడ్జెట్ ప్రారంభ సమావేశంలో ప్రస్తావన
- డిసెంబరు 18న బిల్లుకు ఆమోదం తెలిపిన ప్రెసిడెంట్
- రూ.889 కోట్ల కేటాయింపునకు గతంలో కేంద్రం ప్రకటన
- నేటి బడ్జెట్‌పై ఆశలు

7వ పేజీలో..

ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య

ఆత్మకూరు, జనవరి 31: పోలీసు ఉద్యోగం రాలేదని మనస్థాపంతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. జనవరి 13న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే..

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన కొత్తపల్లి రమ - సారంగం దంపతులకు ముగ్గురు కుమారులు. వీరిలో చిన్న కుమారుడు శ్రీకాంత్ (25) అనే యువకుడు డిగ్రీ పూర్తి చేశాడు. ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. హైదరాబాద్‌లో ఉంటూ పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ పడింది. ఈ పరీక్షకు కూడా హాజరయ్యాడు. ఫిజికల్ టెస్టులన్నీ పాస్ అయ్యాడు. లిఖిత పరీక్షలో రెండు మార్కులు తగ్గడంతో శ్రీకాంత్ ఉద్యోగానికి ఎంపిక కాలేక పోయాడు. అప్పటి నుంచి ఇంటి వద్దనే ఉంటున్న శ్రీకాంత్‌ను తల్లిదండ్రులు ఓదార్చే ప్రయత్నం చేశారు. ఉద్యోగం రానందుకు బాధపడాల్సిన అవసరం లేదని, తమతో పాటు వ్యవసాయం చేసుకొని బతకొచ్చని ధైర్యం చెప్పారు. అయినా మానసికంగా కుంగిపోయిన శ్రీకాంత్.. ఆ వేదన నుంచి బయటకు రాలేకపోయాడు. జనవరి 13న ఇంట్లో ఎవరూలేని సమయంలో క్రిమిసంహారక మందుతాగాడు. చుట్టుపక్కలవారు చూసి ఆయనను వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. చెట్టంత కొడుకు దూరమైనందుకు తల్లిదండ్రుల రోదన వర్ణనాతీతం. మృతుడు అవివాహితుడు. శ్రీకాంత్ మృతితో నీరుకుల్ల గ్రామంలో విషాదం నెలకొన్నది.



శ్రీకాంత్(ఫైల్)

నేటి నుంచి గ్రూప్స్ ఉచిత శిక్షణ ప్రారంభం

హనుమకొండ రూరల్, జనవరి 31: గ్రూప్ 1, 2, 3, 4 ఫౌండేషన్ కోర్సులకు ఈనెల 1వ తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారిలో 100 మందిని ఎంపిక చేశామన్నారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-24071178, 040-27077929లో సంప్రదించాలని సూచించారు.

పెండింగ్ చలాన్ల గడువు పొడగింపు

హనుమకొండ క్రైం, జనవరి 31: పెండింగ్ ట్రాఫిక్ చలాన్లపై రాయితీతో చెల్లించే గడువును పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయించిందని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో విధించిన గడువు జనవరి 31తో ముగియడంతో ప్రజల అవసరాల నిమిత్తం ఫిబ్రవరి 15 వర కు పొడిగిస్తూ మార్గదర్శకాలను విడుదల చేసిందని పేర్కొన్నారు. డిసెంబరు 25 వరకు ఉన్న చలాన్లు మాత్రమే ఈరాయితీకి వర్తిస్తుందని తెలిపారు. ద్విచక్రవాహనాలకు, ఆటోలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఇతర వాహనాలకు 60శాతం రాయితీలో చలాన్లను చెల్లించవచ్చని సీపీ సూచించారు.

5 నుంచి ఎంబీఏ మూడో సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, జనవరి 31: కేయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల మూడో సెమిస్టర్ పరీక్షలు ఫిబ్రవరి 5 నుంచి నిర్వహిస్తామని కేయూ పరీక్షల అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డి బుధవారం తెలిపారు. ఈ మేరకు అమె పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 5, 7, 9, 12, 14, 16, 19 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షల నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎంబీఏ మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎక్స్, ఇంప్రూమెంట్ అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాలన్నారు.

ఖిలాషాపూర్‌లో టాస్క్‌ఫోర్స్ దాడులు



పట్టుకున్న మద్యాన్ని చూపిస్తున్న పోలీసులు

హనుమకొండ క్రైం, జనవరి 31: జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం ఖిలాషాపూర్‌లో బుధవారం బెల్టు షాపుపై వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడులలో రూ.23 వేల విలువ గల వివిధ రకాల బ్రాండ్లకు సంబంధించిన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన చెవ్వ అంజయ్య అనే వ్యక్తి చాలారోజులుగా తన ఇంటినే అడ్డాగా చేసుకుని అనుమతి లేకుండా మద్యాన్ని విక్రయిస్తున్నట్టు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించి పెద్దఎత్తున మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. 23వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యాన్ని రఘునాథపల్లి పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు. ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నోట.. ట్రైబల్ వర్సిటీ మాట..

సమ్మక్క సారలమ్మ పేరిట ఏర్పాటు చేస్తున్నామంటూ వెల్లడి ● పార్లమెంట్ బడ్జెట్ సమావేశంలో ద్రౌపది ముర్ము ప్రసంగంలో ప్రస్తావన



ములుగులో జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంకోసం కేటాయించిన స్థలం

ములుగు, జనవరి 31: జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు భారీ ముందడుగు పడింది. బుధవారం జరిగిన పార్లమెంట్ బడ్జెట్ ప్రారంభ సమావేశంలో ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యూనివర్సిటీ అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణలో సమ్మక్క, సారలమ్మ పేరిట గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. దీంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే క్రమంలో గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతుండగా యూనివర్సిటీపై ఆశలు రేకెత్తుతున్నాయి. కేటాయింపులు ఏమేరకు ఉంటాయోననే ఆసక్తి నెలకొంది.

వడివడిగా అడుగులు

ఏపీ పునర్విభజన చట్టం 2014లో తెలంగాణకు కేటాయించిన గిరిజన యూనివర్సిటీపై ఇటీవలే ఆశించిన స్థాయిలో కదలిక కనిపించింది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ వర్సిటీపై ప్రకటన చేశారు. మహబూబ్‌నగర్‌లో అక్టోబరు 1న జరిగిన బహిరంగ సభలో గిరిజనుల ఆరాధ్య దైవాలు సమ్మక్క, సారలమ్మ పేరిట జాతీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేస్తామని, ఇందుకు ములుగు ప్రాంతంలో స్థల సేకరణ కూడా జరిగిందని తెలిపారు. ఆతర్వాత యూనివర్సిటీ ఏర్పాటు ప్రక్రియ ఊపందుకుంది. యూనివర్సిటీల చట్టసవరణ బిల్లులో ట్రైబల్ వర్సిటీని కూడా చేర్చగా గత ఏడాది డిసెంబరు 7న పార్లమెంటులో, డిసెంబరు 13న రాజ్యసభలో ఆమోదం పొందింది. అదే నెల 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. జనవరి 16న హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ అధికారుల బృందం ములుగు సమీపంలోని గట్టమ్మ వద్ద యూనివర్సిటీ కోసం కేటాయించిన 335 ఎకరాల స్థలాన్ని పరిశీలించింది. వీసీ బి.జె.రావు, రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్, డిప్యూటీ రిజిస్ట్రార్ అభిషేక్ కుమార్ స్థలంతోపాటు తరగతుల నిర్వహణ కోసం జాకారం వద్దగల ట్రైబల్ యూత్ ట్రైనింగ్ సెంటర్ భవనాలను పరిశీలించారు. తాజాగా 24 తేదీన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ శరత్ యూనివర్సిటీ, హెచ్‌సీయూ అధికారులతో కలిసి మరోసారి స్థలాన్ని, జాకారం వైటీసీ భవనాలను పరిశీలించారు. ఈ విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లు జరిగే అవకాశముందని వెల్లడించారు.



తాత్కాలిక క్యాంపస్ నిర్వహణకోసం ఎంపికచేసిన జాకారంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్

కేటాయింపుపై ఆసక్తి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రధాని ప్రకటన, తాజాగా పార్లమెంటు ఎన్నికల ముందు రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావన ఈ రెండు సందర్భాలను పలువురు రాజకీయ కోణంలో చూస్తున్నప్పటికీ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కలిసొచ్చిన సమయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం స్థల కేటాయింపు అంశాన్ని రాష్ట్రానికి అప్పగించి యూనివర్సిటీ స్థాపనకు అయ్యే పూర్తి ఖర్చు బాధ్యతను స్వీకరించింది. నిర్మాణం కోసం రూ.889 కోట్లను కేటాయించే అవకాశముందని ఇటీవల ప్రకటన కూడా వచ్చింది. అయితే ప్రస్తుతం జరిగే బడ్జెట్ సమావేశాలు చివరివి కావడంతో ఏ మేరకు కేటాయింపులు జరుగుతాయోననే ఆసక్తి సర్వత్రా నెలకొంది. కేటాయించిన నిధులను విడుదలచేసి శంకుస్థాపన చేయాలని, సత్వరమే పనులు కూడా మొదలు పెట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది.

పత్తి రైతులకు సీసీఐ భరోసా

వరంగల్‌టౌన్, జనవరి31: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లను జనవరి 31 నుంచి నిలిపివేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజంలేదని, పత్తి కొనుగోళ్లను కొనసాగిస్తుందని సీసీఐ వరంగల్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అర్జున్ ఎస్.దవే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పండించిన పత్తి పంటకు మద్దతు ధర కల్పించేందుకు సమీపంలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పత్తి రైతులు ఎవరూ నిరాశ చెందకుండా తమ పత్తిని సీసీఐ కేంద్రాలకు తరలించి విక్రయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సీసీఐ వెబ్‌సైట్. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సీఓటీసీఓఆర్‌పీ.ఓఆర్‌జీ. ఇన్‌ను సంప్రదించవచ్చునని, లేదా కాట్-అల్లీ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

విద్యుదాఘాతంతో గాయాలు

కొత్తగూడ, జనవరి31: విద్యుదాఘాతంతో బాలుడికి గాయాలైన సంఘటన మండలంలోని వేలుబెల్లి గ్రామంలో జరిగింది. వివరాలు ప్రకారం వేలుబెల్లి గ్రామానికి చెందిన మురహరి రవికుమార్ కుమారుడు మంగళవారం చాణక్య ఇంటి డాబాపైకి వెళ్లి బస్తాలు తీస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి గాయాలపాలయ్యాడు. వెంటనే చికిత్సకోసం నర్సంపేట ఆస్పత్రికి తరలించారు.

దొంగల చేతివాటం

మేడారం, జనవరి 31: మేడారంలో దొంగల చేతివాటం పరిపాటిగా మారింది. వనదేవతలకు ముందస్తు మొక్కలు చెల్లించుకోవడానికి మేడారం చేరుకున్న భక్తులు విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి. బుధవారం సుమారు 10 మంది భక్తులు మొత్తం రూ.లక్షకు పైగా నగదు, రెండు తులాల బంగారాన్ని కోల్పోయారు. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. సీసీకెమెరాలను పరిశీలించినా పోలీసులకు దొంగల ఆచూకీ లభించలేదు.

వనదేవతలకు మొక్కులు

50 వేలకు పైగా తరలివచ్చిన భక్తులు

మేడారం, జనవరి 31: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతలు సమ్మక్క, సారమ్మలకు మొక్కుల చెల్లించుకోవడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివాసీ సంప్రదాయాలతో తల్లులను దర్శించుకున్నారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. అనంతరం శివసత్తుల పూనకాలు, డోలి వాయిద్యాల నడుమ సమ్మక్క, సారలమ్మలకు జేజేలు పలుకుతూ గద్దెల వద్దకు చేరుకునానరు. క్యూలైన్ల ద్వారా మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 50 వేల భక్తులు మేడారం వనదేవతలను దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

పోలీసులు పకడ్బందీ చర్యలు

వనదేవతలకు ముందస్తు మొక్కలు చెల్లించుకోవడానికి తరలి వస్తున్న భక్తులు నేరుగా తల్లి గద్దెలను దర్శించుకునేలా పోలీసు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. సుమారు 50 వేల మంది తరలి రావడంతో గద్దెల ప్రాంగణం కిక్కిరిసిపోయింది. గేట్లు మూసివేయకుండా నేరుగా భక్తులు గద్దెలకు చేరుకొనేలా ఏర్పాట్లు చేయగా వారు దర్శనాలు చేసుకునేందుకు క్యూలైన్ల వద్ద పోలీసులు ఎంతో శ్రమపడాల్సి వచ్చింది.



వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

500 మందితో ట్రాఫిక్ నియంత్రణ

వనదేవతలను దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారి వాహనాలతో మేడారం కిటకిటలాడింది. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది. దారి పొడవునా 25 రూట్ మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించారు. ఎస్పీ శబరీశ్ స్వయంగా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేశారు. పస్రా నుంచి మేడారం వరకు వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తులు నేరుగా గద్దెల సమీపానికి చేరుకునేలా వన్‌వే రూట్‌ను ఏర్పాటు చేశారు. ఊరట్టం క్రాస్ వద్ద భారీ గేట్లు చేసి వాహనాలను పార్కింగ్‌లోకి మళ్లించారు. జంపన్నవాగు ఒడ్డుపై నుంచి గద్దెల సమీపంలోని పార్కింగ్‌లకు వాహనాలు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు మొత్తం 500 మంది పోలీసు సిబ్బందితో పకడ్బందీ చర్యలు చేపట్టామని ఎస్పీ తెలిపారు.



జంపన్నవాగులో పుణ్యస్నానాలు

కేయూ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ మల్లారెడ్డి

ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్‌గా రామచంద్రం ● పరీక్షల నియంత్రణాధికారిగా నరసింహచారి ● ఇతర పదవుల్లో సైతం నియామకం

కేయూ క్యాంపస్, జనవరి 31: కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ ఆదేశాల మేరకు కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ విరమణ పొందిన వారిని పదవుల్లో కొనసాగడంపై అభ్యంతరాలను వ్యక్తం చేసింది. దీంతో ఇప్పటికే రిటైర్డు అయిన ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు రిజిస్ట్రార్‌గా కొనసాగగా, పదవి నుంచి తప్పుకున్నట్లు అయింది. దీంతో పరీక్షల నియంత్రణాధికారిగా పనిచేస్తున్న ప్రొఫెసర్ మల్లారెడ్డిని రిజిస్ట్రార్‌గా నియమించారు. ప్రొఫెసర్ మల్లారెడ్డి గణితశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అలాగే సైన్స్ విభాగం డీన్‌గానూ పనిచేస్తున్నారు. 2007లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా, 2010లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. యూఎస్‌ఏలో సాఫ్ట్‌వేర్ కంపెనీతో రెండేళ్లపాటు పనిచేసి తైవాన్‌లో 5 ఏళ్లపాటు పోస్టు డాక్టరల్ డిగ్రీ పూర్తి చేశారు. 1998లో ఉస్మానియాలో పీహెచ్‌డీ పూర్తి చేయగా, సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ ఉత్తీర్ణత సాధించారు. సీఎస్ఐఆర్, యూజీసీ, డీఎస్‌టీ ప్రాజెక్టులను పూర్తిచేశారు. ప్రొఫెసర్ మల్లారెడ్డి పర్యవేక్షణలో 16 మంది పీహెచ్‌డీలు పూర్తి చేశారు. ఇంటర్నేషనల్, నేషన్ జర్నల్స్‌లో దాదాపు 100 పరిశోధన పత్రాలను ప్రచురించారు. వర్సిటీ పాలక మండలి సభ్యులుగా 4 ఏళ్లు కొనసాగారు.



రిజిస్ట్రార్‌గా మల్లారెడ్డికి, ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్‌గా రామచంద్రంకు, పరీక్షల నియంత్రణాధికారి నరసింహచారికి నియామక ఉత్తర్వులు ఇస్తున్న వీసీ రమేశ్, మాజీ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు

ఎస్డీఎల్‌సీఈ డైరెక్టర్‌గా రామచంద్రం

కేయూ దూరవిద్య కేంద్రం నూతన డైరెక్టర్‌గా ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం నియమితులయ్యారు. ఇప్పటి వరకు రిజిస్ట్రార్‌గా కొనసాగిన ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు స్థానంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంను నియమించారు. ప్రొఫెసర్ రామచంద్రం కేయూ సైకాలజీ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు.

పరీక్షల నియంత్రణాధికారిగా నరసింహచారి

కేయూ కొత్త పరీక్షల నియంత్రణాధికారిగా కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ప్రొఫెసర్ ఎస్.నరసింహచారి నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రొఫెసర్ మల్లారెడ్డి పరీక్షల నియంత్రణాధికారిగా కొనసాగడంతో అయన స్థానంలో నరసింహచారిని నియామించారు.

అలాగే కేయూ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధుల్లో ఉన్న ప్రొఫెసర్ మంచాల సదానందంను నియమించారు. ఇప్పటివరకు కో ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా మల్లారెడ్డి స్థానంలో సదానందంను నియామించారు. కేయూ క్యాంపస్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ పి.అమరవేణి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా కొనసాగిన ప్రొఫెసర్ ఎస్.నరసింహచారి స్థానంలో అమరవేణిని నియమించారు. సుబేదారిలోని యూనివర్సిటీ పీజీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా కామర్స్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ పి.వరలక్ష్మి నియమితులయ్యారు. ఇప్పటివరకు అమరవేణి ప్రిన్సిపాల్‌గా ఉన్న స్థానంలో వరలక్ష్మిని నియమించారు.

అలాగే వర్సిటీ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్‌ను నియమించారు. వీరిఉత్తర్వులను ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు జారీ చేశారు. నూతనంగా పరిపాలన పదవుల్లో నియమితులైన ప్రొఫెసర్లను కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, దూరవిద్య కేంద్రం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టే భాస్కర్, వర్సిటీ బోధన, బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

సోనియాను కలిసిన రిజిస్ట్రార్ రవి

వరంగల్ ఎంపీ టికెట్ అభ్యర్థన.. బయోడేటా అందజేత

హనుమకొండ సిటీ, జనవరి 31: వరంగల్ ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీని కలిశారు. వరంగల్ పార్లమెంట్ టికెట్‌ను ఆశిస్తున్న రవి.. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సోనియాను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమెకు తన బయోడెటాను అందచేశారు. తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర, ఉద్యోగుల సమస్యలపై పోరాటం, సామాజిక సేవా కార్యక్రమాలు, కరోనా సమయంలో అందించిన సేవలు, నిరుపేద కుటుంబం నుంచి ఉద్యోగపరంగా ఉన్నతాస్థాయికి ఎదిగిన తీరు, అంబేడ్కర్, జ్యోతిరావు పూలే విధానాలను జనంలోకి తీసుకెళ్లడం తదితర అంశాలను సోనియాగాంధీకి వివరించారు. టికెట్ కేటాయిస్తే అందరి సహకారంతో విజయం సాధిస్తానని రవి విన్నవించుకున్నారు. దీనిపై సోనియాగాంధీ స్పందిస్తూ అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఏకంగా సోనియాగాంధీనే కలిసి టికెట్ కోసం రవి అభ్యర్థించడం రాజకీయంగా చర్చకు దారి తీసింది.



సోనియాగాంధీతో రవి

ఎంపీ టికెట్ కోసం ఆనంద్ దరఖాస్తు

వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని కోరుతూ హనుమకొండకు చెందిన మోజెస్ ఆనంద్ పాల్ దరఖాస్తు సమర్పించారు. బుధవారం హైదరాబాద్‌లో దరఖాస్తును గాంధీభవన్‌లోని సిబ్బందికి అందచేశారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీకి చేసిన సేవలు, సామాజిక కార్యక్రమాలతో కూడిన బయోడెటాను సమర్పించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

జాతీయస్థాయి ఫెస్ట్‌కు గురుకుల విద్యార్థినుల ఎంపిక

మడికొండ, జనవరి 31: హైదరాబాద్‌లో డిసెంబరు 6న జరిగిన స్టెమ్ స్పార్క్ ఇన్నోవేషన్ ఫెస్ట్-2023-24లో ఫుట్ స్టెప్ ఎలక్ట్రిసిటీ జనరేటింగ్ సిస్టమ్ ప్రాజెక్టులో మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 5వ స్థానంలో నిలిచారు. జాతీయస్థాయి స్టెమ్ స్పార్క్‌లో తమ ప్రాజెక్టు ఫుట్ స్టెప్ ఎలక్ట్రిసిటీ జనరేటింగ్ సిస్టమ్‌ను ప్రదర్శించడానికి అర్హత సాధించారు. ఈ ప్రాజెక్టుని ఫిబ్రవరి 1, 2 తేదీలలో బెంగుళూరులోని ఇంటర్‌నేషనల్ సెంటర్‌లో జరగబోయే జాతీయస్థాయి స్టెమ్ స్పార్క్‌లో ప్రదర్శిస్తారు. 10వ తరగతి విద్యార్థినులు శ్రుతి, రమ్యలను వరంగల్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిణి ఎస్.విద్యారాణి, మడికొండ ప్రిన్సిపాల్ ఎస్.మల్లారెడ్డి, ఉపాధ్యాయురాలు కె.జ్యోతితో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

బిల్ట్ ఫ్యాక్టరీని పరిశీలించిన కలెక్టర్


బిల్ట్ ఫ్యాక్టరీ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మంగపేట, జనవరి 31: మంగపేట మండలంలోని కమలాపురంలో గల బిల్ట్ ఫ్యాక్టరీని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. పదేళ్ల క్రితం మూతపడ్డ ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను ముమ్మరం చేసింది. బిల్ట్‌ను చేజిక్కించుకునేందుకు ఐటీసీ సంస్థ ఆసక్తి చూపు తున్న నేపథ్యంలో కలెక్టర్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. బిల్ట్ రుణదాత ఫిన్‌క్వెస్ట్ సంస్థ ప్రతినిధి ప్రసాద్ నాయర్‌ను వివరాలు అడిగి తెలుసు కున్నారు. బిల్ట్ స్థిరాస్తుల వివరాలను రెవెన్యూ అధి కారుల ద్వారా సేకరించారు. ఇటీవలే ములుగుకు వచ్చిన ఫిన్‌క్వెస్ట్, ఐటీసీ ప్రతినిధులు కలెక్టరేట్‌లో భేటీ అయి సానుకూతల వ్యక్తంచేసిన నేపథ్యంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించడంపై కార్మికుల్లో ఆసక్తి నెలకొంది.

ఏమేం పరిశీలించారంటే..

బిల్ట్ కర్మాగారంలోని ఏడీఎం పరిపాలన కార్యాలయం, కార్మికుల క్వార్టర్స్, డిస్పెన్సరీ, గెస్ట్‌హౌస్‌లు, వర్కర్స్ క్లబ్, ఎంప్లాయీస్ క్లబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఫ్యాక్టరీ ఆధీనంలో ఉన్న భూముల రికార్డులను రెవెన్యూ అధికారుల నుంచి సేకరించారు. ఫ్యాక్టరీ నుంచి బయటకు వెళ్లే వ్యర్థ నీరు పైపులను, గోదావరి ఒడ్డున నిర్మించిన ఇన్‌టేక్‌వెల్‌ను పరిశీలించారు. ఇలా సుమారు రెండు గంటలపాటు కలెక్టర్ పర్యటన కొనసాగింది.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల, జనవరి 31: అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. విద్యుత్, మిషన్ భగీరథ, రెవెన్యూ, మరుగుదొడ్ల బిల్లులపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. ఏళ్లుగా గ్రామాల్లో పలు సమస్యలు అలాగే ఉంటున్నాయని, అధికారులు మారుతున్నా పనులు పరిష్కారం కావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించుకునేందుకే సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తామని, పనులు చేయని అధికారులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్నారు. సభ్యులు తెలిపిన సమస్యలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మూడు నెలలకోసారి నిర్వహించే మండల సభకు అన్ని శాఖల జిల్లా అధికారులు విధిగా హాజరుకావాలన్నారు. జూలైలో కురిసిన భారీ వర్షాలకు తెగిన చెరువులు కుంటల మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. రానున్న వేసవి దృష్ట్యా ఇప్పటి నుంచే గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర ప్రసాద్, జడ్పీటీసీ గొర్రె సాగర్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో పురుషోత్తం, డీపీవో ఆశాలత, డీబ్ల్యువో నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో రామయ్య, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం

గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని గుంటూరుపల్లి, వరికోల్‌పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన జీపీ భవనాలను బుధవారం ఆయన


గుంటూరుపల్లి జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన ప్రణాళికలు రూపొందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, పెండెం సాంబమూర్తి, మధువంశీకృష్ణ, రత్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఎంపీటీసీ అనిల్, మాజీ జడ్పీటీసీలు కాత్రేవుల సాయిలు, ఓరం సమ్మయ్య, నాయకులు శంకర్‌గౌడ్, చిలుకల రాయకొంరు, దొడ్డి కిష్టయ్య, కొంరయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

కృష్ణకాలనీ (భూపాలపల్లి): ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం భూపాలపల్లి పట్టణం మంజూర్‌నగర్‌లోని ఓ ఫంక్షన్‌హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా సిరికొండ తిరుపతిరావు, ఉపాధ్యక్షుడిగా ఎం.తిరుపతి, ప్రచార కార్యదర్శిగా కె.అశోక్, కోశాధికారిగా కె.క్రాంతి, గౌరవ అధ్యక్షుడిగా వై. వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శిగా జి.సమ్మయ్య, సమాచార, ప్రచార కార్యదర్శిగా వి.రాంబాబు, గౌరవ సలహాదారులుగా టి.శ్రీనివాస్, కె.రాజేశ్వర్‌రావులతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారం చేశారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ వేణుగోపాల్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ములుగు కలెక్టరేట్, జనవరి 31: ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు. తన చాంబర్‌లో ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి అధికారులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1నుంచి జరిగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతి లేదనే నిబంధన వర్తిస్తుందని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎం ఉండాలని, పరీక్షల సమయంలో పటిష్ఠభద్రత ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫిబ్రవరి 1నుంచి 15 వరకు జరిగే ప్రయోగ పరీక్షలు మొదటి సెషన్ ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రయోగ పరీక్షల కోసం 13 పరీక్ష కేంద్రాలను, థియరీ పరీక్షల కోసం 10పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈసమావేశంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ములుగు సీఐ మేకల రంజిత్‌కుమార్, విద్యుత్‌శాఖ ఈఈ, తపాలాశాఖ అధికారి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి : బీజేపీ

ములుగు కలెక్టరేట్, జనవరి 31: జిల్లాలోని పట్టభద్రులు ఓటుహక్కు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. ములుగులోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. , 2020 నవంబరు 21 నాటికి డిగ్రీ పూర్తిచేసిన పట్టభద్రులు ఫిబ్రవరి 6 లోపు ఆన్‌లైన్‌లో ఫారం -18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, నాయకులు శీలమంతుల రవింద్రచారి, చల్లూరి మహేందర్, దొంతిరెడ్డి రవిరెడ్డి, కొత్త సురేందర్, గాదం కుమార్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కళ్యాణ్‌రామ్, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై దాడిని ఖండించాలి : కాంగ్రెస్

ములుగు కలెక్టరేట్, జనవరి 31: కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీపై గుర్తుతెలియని దుండగులు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. రాహుల్‌గాంధీ జోడోయాత్రలో భాగంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని మాల్దా జిల్లాలో పర్యటిస్తుండగా ఆయనపై భౌతికదాడికి యత్నించడం దారుణమని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కుల ద్వారా యాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీపై దాడులు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రాహుల్‌గాంధీపై దాడికి యత్నించిన దుండగులను అరెస్టు డిమాండ్ చేశారు.

మేడారం జాతర పనుల్లో నాణ్యత పాటించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

ములుగు కలెక్టరేట్, జనవరి 31: మేడారం సమ్మక్క-సారల మ్మ మహాజాతర నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని, నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టి భక్తులకు సకల సౌకర్యా లు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగులో ముత్యాల రాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మల్లికార్జునరావు మాట్లాడారు. ప్రతి జాతర సమయంలో అధిక నిదులు వెచ్చించినా కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై నాసిరకంగా పనులు చేస్తున్నారని, ఈసారి జాతర అభివృద్ధి పనుల్లో కూడా నాసిరకం పనులు చేపడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులపై విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు బండి నర్సయ్య, వడి సారయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ


మహదేవపూర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

కన్నాయిగూడెం, జనవరి 31 : పీఆర్‌టీయూ రూపొందించిన క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ సురేందర్ తదితరులు బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని గుర్రేవుల జడ్పీహెచ్‌ఎస్‌లో ఈ కార్యక్రమం జరిగింది. గుర్రేవుల కాంప్లెక్స్ హెచ్‌ఎం స్వరూప, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్, రవీందర్, రమేష్, రజిని, స్వాతి, ప్రియాంక, కల్పన తదితరులు పాల్గొన్నారు.

- మహదేవపూర్ : మండలంలోని కాళేశ్వరం జడ్పీహెచ్‌ఎస్‌లో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిచారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గుబిరే లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్.కరుణ శ్రీ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం అన్నపూర్ణ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెంటి శ్యాం, ఉపాధ్యాయులు రామ్మూర్తి, లచ్చయ్య, రాజు, సుధాకర్, అశోక్, రాజేందర్, శ్రీనివాస్ మణిమాల, విజయశ్రీ, శ్రీలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలి

వెంకటాపురం(నూగూరు), జనవరి 31: పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం జరిగిన భౌతిక రసాయనశాస్త్రం స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరై ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు. పదోతరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఒక గంటపాటు ప్రత్యేక తరగతులను పటిష్ఠంగా నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా దృష్టి సారించాలని, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలని అన్నారు. పరీక్షల భయం పోగొట్టి ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకుని వారు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జీవీవీ.సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుజాత, రామకోట, జయరాం, శ్రీరామమూర్తి, శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.


నేటి నుంచి పత్తి కొనుగోళ్లు తాత్కాలిక నిలిపివేత

కాటారం, జనవరి 31: కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రుద్ర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో గురువారం నుంచి కొద్ది రోజులు తాత్కాలికంగా పత్తి కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు ఏఎంసీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, కార్యదర్శి షరీఫ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీసీఐ సెంటర్‌లో పత్తి, గింజల నిల్వలు పెరిగి దిగుమతి చేయడానికి స్థలం లేకపోవడంతో జిన్నింగ్ చేయడానికి పత్తి కొనగోళ్లు నిలిపివేయనున్నట్లు సీసీఐ కేంద్రం ఇన్‌చార్జి అభయ్‌ప్రతాప్‌సింగ్ చెప్పారని తెలిపారు. సీసీఐ సెంటర్‌లో పత్తి కొనుగోళ్లు జరిగే తేదీని త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాలను గమనించి ఏఎంసీ, సీసీఐ అధికారులకు సహకరించాలని చైర్‌పర్సన్, కార్యదర్శి కోరారు.

అసిస్టెంట్ లేబర్ అధికారిపై ఫిర్యాదు

ములుగు, జనవరి 31: నిబంధనలకు విరుద్ధంగా లేబర్ లైసెన్సులు జారీ చేస్తున్నారంటూ ములుగు అసిస్టెంట్ లేబర్ అధికారిపై బీజేపీ కుమ్రంభీం ఆసిఫాబాద్ అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ ములుగు అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సతీష్ సెక్యూరిటీ అండ్ సివిల్ సర్వీసెస్ సంస్థకు సంబంధించి జారీచేసిన లైసెన్స్‌లో సంబంధిత లేబర్ అధికారి నిబంధనలు పాటించలేదని, ఈవిషయమై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

భూపాలపల్లి సీఐగా నరేష్ కుమార్



కృష్ణకాలనీ (భూపాలపల్లి), జనవరి 31: భూపాలపల్లి సీఐగా దొమ్మాటి నరేష్‌కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఐజీ తరుణ్‌జోషి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 20న గతంలో ఈ రాణాలో సీఐగా పని చేసిన రాంనర్సింహారెడ్డి ధర్మపురికి బదిలీ అయిన విషయం విదితమే. ఆయన స్థానంలో వరంగల్ కమిషనరేట్‌లో వేయిటింగ్ లిస్టులో ఉన్న నరేష్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

చిట్యాల, జనవరి 31: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని చిట్యాల సీఐ వేణుచందర్ అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులకు బుధవారం అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవమానభారంతో
యువతి ఆత్మహత్య

ప్రేరేపించారంటూ ఇద్దరిపై కేసు నమోదు


కీర్తన మృతదేహం

కాటారం, జనవరి 31: అవమానభారంతో గిరిజన యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దులపల్లి గ్రామానికి చెందిన పిట్టల సారయ్య, సారమ్మకు కుమారుడు కిరణ్, కూతురు కీర్తన (20) ఉన్నారు. కుటుంబ సభ్యులంతా కూలినాలి చేసుకుని జీవనం సాగిస్తున్న క్రమంలో మూడేళ్ల కిత్రం సారమ్మ మృతి చెందింది. గత ఏడాది అదే గ్రామానికి చెందిన మద్ద రాకేష్ అనే యువకుడు తన తల్లిదండ్రులకు చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు. తమ కుమారుడు ఊరి నుంచి వెళ్లడానికి కిరణ్ కారణమని రాకేష్ తల్లి రాధ, తమ్ముడు సంతోష్ కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొద్ది రోజుల తర్వాత రాకేష్ ఇంటికి తిరిగి వచ్చాడు. తాను ఇంటి నుంచి వెళ్లిపోవడానికి కిరణ్ కారణం కాదని చెప్పాడు. అయినా కిరణ్ కుటుంబ సభ్యలను రాకేష్ తల్లి, తమ్ముడు సంతోష్ సూటిపోటీ మాటలతో అవమానపరుస్తున్నారు. పలుమార్లు దుర్భాషలాడారు. కిరణ్ సోదరి కీర్తనపై పలు అభాండాలు వేశారు. దీంతో ఆమె మనస్తాపం చెందింది. తండ్రి సారయ్య, అన్న కిరణ్ వేరే గ్రామాలకు పని నిమిత్తం వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉన్న కీర్తన సోమవారం (జనవరి 29న) గడ్డిమందు తాగింది. తండ్రి, సోదరుడు ఇంటికి వచ్చి చూసేసరికి అపస్మారక స్థితిలో ఉంది. దీంతో ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో బుధవారం కీర్తన మృతి చెందింది.

కీర్తన ఆత్మహత్య చేసుకొనేందుకు ప్రేరేపించారని ఆమె సోదరుడు కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధ, సంతోష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కీర్తిన ఎస్టీ కాగా నిందితులు ఇద్దరు అదే తెగకు చెందిన వారు.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా


విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్

కాటారం, జనవరి 31: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మండలంలో ఆయన బుధవారం పర్యటించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఆవరణలోని పొదలు, పిచ్చి మొక్కలను తొలగించడానికి, మురికినీటికి డ్రెయినేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తహసీల్దార్ నాగరాజు, పీఆర్ ఏఈ అశోక్‌ను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు పలు సబ్జెక్టుల పాఠాలు బోధించారు. సామాన్య ప్రశ్నలకు సైతం విద్యార్థులు సమాధానాలు చెప్పకపోవడంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి ఫలితాలు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అంకుసాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో పోషణ్‌వాటిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పద్ధతిలో పండిస్తున్న కూరగాయలను పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, తహసీల్దార్ నాగరాజు, సర్పంచ్ సుమలత, సీడీపీవో రాధిక, సూపర్‌వైజర్ అరుణ, ఎంపీవో ఉపేంద్రయ్య, ఏపీవో వెంకన్న, ఎస్‌వో సునీత, కార్యదర్శి సమీర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అధ్యపకులు

ములుగు కలెక్టరేట్, జనవరి 31: ములుగు మండలంలోని జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్యప్రకాష్, జె.శ్రవణ్ ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నికాయిట్ విభాగంలో అత్యు త్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ జూలూరు యాదగిరి తెలి పారు. ఫిబ్రవరి 5నుంచి 9వతేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటా రని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్‌రావు, అధ్యాపకులు, ఉపాధ్యా అభినందించారు.

సీసీఐ కేంద్రం వద్ద రైతుల ఆందోళన

కాటారం, జనవరి 31: మండలంలోని రేగులగూడెం జీపీ పరిధిలోని రుద్ర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రం వద్ద బుధవారం పలువురు రైతులు ధర్నా చేపట్టారు. పత్తి కొనుగోళ్లు సక్రమంగా చేయడం లేదని, పత్తి నాణ్యత పేరిట రైతులకు ఇబ్బందులు పెడుతూ లోడ్‌తో వచ్చిన వాహనాలనుంచి పత్తి అన్‌లోడ్ చేసుకోవడం లేదంటూ రైతులు ఆందోళన చేశారు. దీంతో సీసీఐ సెంటర్ ఇంచార్జి అభయ్‌ప్రతాప్‌సింగ్, ఏఎంసీ కార్యదర్శి లా షరీఫ్ రైతుల వద్దకు వచ్చి రైతులు పత్తిలో నీళ్ల చల్లుకుని వస్తే తేమశాతం ఎక్కువగా నమోదై నిబంధనల ప్రకారం తీసుకోవడం జరగదని, నిబంధనల మేరకు ఉన్న పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు బాపు, సమ్మయ్య, సుదర్శన్, మల్లయ్య, రాజు, రాజయ్య, గట్టయ్య, మల్లేష్, రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

ములుగు కలెక్టరేట్, జనవరి 31: కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధిహామీ సిబ్బందికి పేస్కేల్ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బుధవారం జిల్లా ఉపాధిహామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాక్ గౌరవ అధ్యక్షుడు మాలోత్ రాజు, జేఏసీ చైర్మన్ సునీత, ప్రధాన కార్యదర్శి రామయ్య, సహాయ చైర్మన్లు కిషోర్, సురేష్, బాలయ్య, గణేష్, రాజేష్, కరుణాకర్, సహాయ ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, విజయలక్ష్మి, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

ఏటూరునాగారం, జనవరి 31 : పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ములుగు జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ వసుధ అన్నారు. ఏటూరునాగారంలో బుధవారం ఏటూరునాగారం డివిజన్ పరిధిలోని ఏటూరు నాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం(నూగూరు) మండలాల్లోని భూ యజమానులు, రైతులతో ఆమె సమావేశమయ్యారు. 14 సంవత్సరాల లోపు బాలలను మిర్చి ఏరడానికి పనిలో పెట్టుకుంటే వ్యవసాయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు రోజులుగా మిరప తోటల్లో సుమారు 80 మంది బాలలు పనులు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, ఏటూరునాగారం సీడీపీవో వి. హేమలత, డీసీపీయూ ప్రొటెక్షన్ అధికారి ఎన్. హరికృష్ణ, జ్యోతి, సుమాన్, రాజు, సీహెచ్‌ఎల్ కోఆర్డినేటర్ నరేష్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మల్హర్, జనవరి 31 : మండలంలోని కొయ్యూర్‌లో ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వాహనా తనిఖీ నిర్వహించారు. వాహనాల పత్రాలను పరిశీలించి, పత్రాలు సక్రమంగా లేని వారికి జరిమానా విధించారు. అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ విద్యతోనే ఉన్నత గౌరవం

ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సంద్రా

భూపాలపల్లిటౌన్, జనవరి 31: ఉత్తమ విద్యతోనే ఉన్నతమైన గౌరవం లభిస్తుందని ప్రముఖ సైకాలజిస్ట్, కెరీర్ కౌన్సిలర్ సుధీర్ సంద్రా అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన పరీక్షలపై భయాన్ని పోగొట్టడం, ఉత్తమ ఫలితాలు ఎలా సాధించొచ్చనే అంశాలపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత డబ్బు సంపాదించినా వారికి ప్రజల్లో ఎలాంటి గౌరవం ఉండదని అన్నారు. ఉన్నత చదువులు చదివితే మాత్రం దేశంలోనే ఉన్నతమైన గౌరవం దక్కుతుందని అన్నారు. పరీక్షలంటే భయం లేకుండా ఉండాలంటే ప్రాక్టీస్ ప్రధానమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెటామైండ్ చైర్మన్, మనోజ్‌కుమార్, ఇంపాక్ట్ ట్రైన్ ట్రైనర్స్ గొరోజు సదానందం, పెద్ది పృథ్వీ, శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

కాటారం, జనవరి 31:మండలంలో అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సమ్మయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు శాఖలపై చర్చ నిర్వహించగా పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. విద్యుత్ సమస్యలపై అధికారులు సకాలంలో స్పందించడం లేదని ఎంపీటీసీలు రవీందర్‌రావు, మహేశ్వరి ఆరోపించారు. గ్రామాల్లో బెల్ట్‌షాపులు అడ్డగోలుగా ఉన్నాయని, కొన్ని బ్రాండ్లు వైన్‌షాపుల్లో దొరకకుండా బెల్ట్‌షాపుల్లో కనిపిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మిషన్‌భగీరథ నీరు సక్రమంగా అందడం లేదని, నీటి సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో చెరువుల శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయని అధికారులు నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ అధికారిక కార్యక్రమాల్లో అధికారులు ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి వారిని భాగస్వాములను చేయాలన్నారు. ప్రగతి నివేదికలను తూతూ మంత్రంగా అందజేస్తున్నారని మండిపడ్డారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యల కోసం ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో ఉపేంద్రయ్య, ఎంపీటీసీలు తోట జనార్ధన్, రవీందర్‌రావు, జాడి మహేశ్వరి, విజాయారెడ్డి, రూపాదేవి, బండం రాజమణి, బక్కమ్మ, పలువురు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంవోఏఐ ఉపాధ్యక్షుడికి సన్మానం


జాకీర్‌హుస్సేన్‌ను సన్మానిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

కాకాతీయఖని, జనవరి 31: ఇటీవల సింగరేణిలో జరిగిన అధికార సంఘం ఎన్నికల్లో భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కేటీకే ఐదో గని మేనేజర్ జాకీర్ హుస్సేన్‌ను టీబీజీకేఎస్ నాయకులు బుధవారం సన్మానించారు. బుధవారం జాకీర్ హుస్సేన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయనను సత్కరించారు. నాయకులు దేవరకొండ మధు, రాజ్‌కుమార్, నరేందర్, సందీప్, త్రివేది, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.